పెన్ పవర్
ప్రకాశం



ఆయన ఎక్కడంటు ఆరా తీస్తున్నా లంచాలు ఇచ్చిన ప్రజలు తహశీల్దారుకు మధ్యవర్తిగా మారిన ఆ క్రింది స్దాయి అధికారి ఎవరు బాధితుల తాకిడితో క్రిక్కిరిస్తున్నా కార్యలయ ప్రాంగణం

# తహశీల్దార్ సార్ అడ్రస్ చెబుతారా...

**ఆర్ సి ఇన్ చార్జి యర్రగోండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 20**

సార్ సార్ ఆ తహశీల్దార్ ఏ ఊరిలో ఉంటాడో ఆయన చిరునామ చెబుతారా అంటు తహశీల్దారు కార్యలయ ప్రాంగణంలో కోందరు ఆరా తీయడం చర్చాంశనీయం మారింది.ఓ స్దల వివాధంలో తహశీల్దారు సస్పెండ్ అయిన విషయం తెలుసుకున్న మండలంలోని కోందరు ప్రజలు కార్యలయం వద్దకు చేరుకుని తహశీల్దారు చిరునామ గురించి ప్రశ్నలు వేయడమే కాకుండా,తమ పోలాల ఆన్ లైన్ల విషయంలో ఆయన నమ్మిన బంటుగా ఉన్నా ఓ వి ఆర్ ఓ కు భారిగా డబ్బులు అందజేసినట్లు చెప్పడం విశేషం.ఆ బాబు ఎవరో గాని మండలానికి బడాబాబుగా ఉన్నా అధికారికి మధ్యవర్తిగా ఉంటు నోట్ల కట్టలను అందుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.కోందరు బాదితులు పెన్ పవర్ ప్రతినిధితొ మాట్లాడుతు మేము మా పనుల కోసం ఎంతొ కోంత డబ్బులు ఇచ్చాముగాని ఆయన ప్రస్తుతం యాడ ఉన్నాడో అడ్రస్ చెబితే వెళ్తామంటు కోపోద్రిక్తులు కావడం ఆశ్చర్యం.ఏమని చెప్పుకుంటామయ్యా ఏదో ఆశపడి ఫలానా బాబుకు ఇచ్చామని పని కాలేదని ,మా డబ్బులు వెనుకకు ఇవ్వలేదని కన్నీరు పర్వంతం అవ్వడం ఆ వ్యక్తి తీరు ఉసురుమంటుంది. యర్రగోండపాలెంలోని రెవిన్యూ కార్యలయంలో ఇదే అదునుగా నీ పని నేనే చేయిస్తాను ఎకరాకు ఇంతని వసూళ్ళకు పాల్పడిన అధికారులు తీసుకున్న డబ్బులు వెనుకకు ఇచ్చేవిషయంలో రివర్స్ గేర్ వేస్తున్నట్లు తెలుస్తుంది.మీరిచ్చారు మేము ఆ సార్ కు ఇచ్చామంటు ఆయా ప్రజల నుండి తీసుకున్నడబ్బులు వెనుకకు ఇచ్చేందుకు కొత్తడ్రామాలకు తెరతీసినట్లు తెలుస్తుంది.

**గుట్టు గుప్పుమంటుంది**

స్దానిక తహశీల్దారు కార్యలయంలో గత ఆరునెలలుగా జరిగిన వ్యవహారంపై రోజుకో కొత్తవిషయాలు బయటకు వస్తున్నాయి.తహశీల్దారు ఏ,బాలకీషోర్ ఇక విధులలో హాజరుకారనే విషయం బయటికి రావడంతో,మండలంలోని కొందరు క్రింది స్దాయి అధికారులకు ఆయా గ్రామాల రైతులు ఇచ్చుకున్న లంచాల సంగతి గుప్పుమంటుంది.అసలు అధికారి పైనే వేటుపడటంతో నీపని నేను చేయిస్తానంటు నోట్లకట్టలు తీసుకున్న వారి పేర్లు తెరపైకి వస్తున్నాయి. సస్పెండ్ అయ్యింది ఓ విఆర్ ఓ ,ఓ సర్వేయరే కదా మరి మిగత వారిసంగతి ఏమిటో అనేది ప్రశ్నార్ధకం.

## గీత దాటితే..
# చర్యలు తప్పవు..

సీఐ మల్లికార్జున ఎస్ ఐ బి. నరసింహారావు.

ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు చర్యలు.

వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే .

రహదారుల పై మార్జిన్ వేయడం జరిగింది .

చిరు వ్యాపారులు జర జాగ్రత్త.

**పెన్ పవర్, కంభం ఫిబ్రవరి 20:**

వ్యాపారులు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ మల్లికార్జున ఎస్ఐ బి. నరసింహారావు తెలిపారు. కంభం బస్టాండు నుండి రహదారికి ఇరువైపులా







ట్రాఫిక్ అంతరాయం జరగకుండా మార్జిన్ వేయటం జరిగింది. రహదారిపై ఉన్న చిరు వ్యాపారులకు సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రహదారిపై వ్యాపార సంస్థలు చేసుకుంటే ఇబ్బందులు పడతారని నిబంధనలు పాటించి ప్రవర్తించాలని వ్యాపారులకు సూచించారు. చౌకు సెంటర్ నుండి ప్రధాన రహదారిని కూడా పరిశీలించడం జరిగింది. నిత్యం రహదారులపై వ్యాపారులే కాక అనేక ఆక్రమణలు కూడా గుర్తించడం జరిగింది. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నట్లు గుర్తించారు. వ్యాపార సంస్థలు వారికి ఉన్న స్థలంలోనే వ్యాపారాలు చేసుకోవాలని సూచనలిచ్చారు .ఇలాగే కొనసాగితే పూర్తిస్థాయిగా ఆక్రములపై దృష్టి పెట్టాల్సింది వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు. పోలీసుల రాకతో కొంతమంది వ్యాపారులు ముందు జాగ్రత్త చర్యగా అప్రమత్తమయ్యారు. ఈ కార్యక్రమంలో కంభం కందులాపురం పంచాయతీ ఈవో రమేష్ రెడ్డి పురుషోత్తం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మనిషికి 3 వేలు..!

## చేయి తడిపితేనే
# రుణాల మంజూరు

పర్సంటేజీలు ఇస్తేనే పని -విఓఏల చేత డిమాండ్ చేయిస్తున్న సిసిలు

సిసిలు విఓఏలు కుమ్మక్కు -పట్టించుకోని అధికారులు

**పెన్ పవర్ వలేటివారిపాలెం ఫిబ్రవరి 20**

స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో పని చేస్తున్న సీసీలు విఓఏలు కుమ్మక్కై పొదుపు సంఘాల్లో ఉన్న వారికి రుణాల మంజూరులో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ద్వాక్రా మహిళల బ్యాంక్ లింకేజీ రుణాలపై పర్సంటేజీల పర్వం జోరుగా వెలుగు కార్యాలయంలో సాగుతుంది. రుణం కావాలంటే అడిగిన కాడికి ముట్ట చెప్పాల్సిందేనని ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పర్సంటేజ్ ఇవ్వకుంటే రోజుల తరబడి కార్యాల చుట్టూ తిప్పుకుంటున్నారని బహిరంగంగా చెప్పుకుంటున్నారు. మహిళల ఆర్థిక పురోగతికి కృషి చేయాల్సిన వెలుగు సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడు తున్నారని చెబుతున్నారు. ప్రభుత్వం వారు అందిస్తున్న - ప్రతి పథకాన్ని ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. ఉన్నవి లేనివి చెబుతూ సవాలక్ష నిబంధనల పేరిట వ వారిని వేధిస్తున్నారని చెబుతున్నారు. . గ్రూపు సభ్యులు ఇంక చేసేదేమి, లేక, ఎవరికీ చెప్పుకోలేక మదనపడుతూ ఒక్కో గ్రూపు నుండి 20 వేల నుంచి 30వేల రూపాయల వరకు ముట్ట

చెబుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుకారిపోతుంది. పొదుపు సంఘాలకు ప్రభుత్వం ప్రతి ఏటా కోట్ల రూపాయలను బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇస్తుంది. గ్రూప్ లోని సభ్యులు సమావేశం నిర్వహించి తీర్మానం చేసినట్లు నిర్ధారిస్తూ సీసీలు సంతకాలు చేస్తేనే బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి. ఈ అవకాశాన్ని సీసీలు విఓఏలు ఆసరాగా తీసుకుని ఆదాయ మార్గంగా మార్చుకుంటున్నారు. 1 మనిషికి లక్ష రూపాయల ఋణానికి 3000 వేల వరకు కమీషన్ వసూలు చేస్తున్నారు. పెద్ద మొత్తంలో ఋణాలు మంజూరైనప్పుడు కమీషన్ కూడా అంతే మొత్తంలో వసూలు చేస్తున్నారని గ్రూపు సంఘాల లీడర్లు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. అంతే కాకుండా సమావేశాలకు రాకుండానే ద్వాక్రా గ్రూపు సభ్యులు హాజరైనట్లు సంతకాలు చేసుకోని నిధులను దిగ మింగేస్తున్నారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సీసీలు, విఓఏల తీరు మారకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చెప్పుకుంటున్నారు.

# ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 20**

ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేలా మరింత దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దిశగా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ వ్యవసాయ సీజనుకు కార్యాచరణ ప్రణాళిక పై గురువారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో వ్యవసాయం, ఉద్యానవనం, ప్రకృతి సేద్యం, డిఆర్డిఏ అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. మారిన జీవన శైలి వలన ఆరోగ్యం దెబ్బ తింటున్నదని, ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావడానికి ఆహారమే ఔషధంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా వచ్చిన ఉత్పత్తులే దీనికి ముఖ్య ప్రత్యామ్నాయమని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ - 2047 డాక్యుమెంటులో కూడా సౌభాగ్యం, ఆరోగ్యం, సంతోషకరమైన రాష్ట్రం ఆవిష్కరణ లక్ష్యంగా పేర్కొన్నట్లు తెలిపారు. తీసుకుంటున్న ఆహారంపై దృష్టి సారిస్తే మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోగలుగుతామని కలెక్టర్ చెప్పారు. ఆర్గానిక్ సేద్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ఈ ఉత్పత్తులకు అవసరమైన మార్కెటింగ్ కూడా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలపై అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలలో ప్రకృతి సేద్యం కూడా ఒక చర్చనీయ అంశంగా చేర్చాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ స్థలంలో పెరటి సాగు చేసుకోవడంపైనా అవగాహన కల్పించాలన్నారు. రైతులకు శాస్త్రవేత్తల ద్వారా సలహాలు ఇప్పించాలని, అదేవిధంగా సాగులో పాటించాల్సిన మెలకువలను మొబైల్ యాప్స్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. కాగా, ఈ దిశగా తీసుకుంటున్న చర్యలను, జిల్లా వనరుల కేంద్రం ( డీ.ఆర్.సీ ) ద్వారా అందిస్తున్న సేవలను ప్రకృతి సేద్యం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి వివరించారు. ఆర్గానిక్ సాగును, ఈ దిశగా తమ ఉత్పత్తులకు లభిస్తున్న ఆదరణ - అనుభవాలను, సాగు చేస్తున్న దేశవాళీ రకాలను పలువురు రైతులు కూడా ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, డి.ఆర్.డీ.ఏ. పి.డి.నారాయణ, ఆయా శాఖల డి.పి.ఎం.లు, ఏ.ఓ.లు, హెచ్.వో.లు, ఏ.పి.ఎం.లు పాల్గొన్నారు. ప్రకృతి సేద్యం పై అవగాహన కల్పించేలా రూపొందించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.







# దొనకొండ అభివృద్ధి కి వెలుగొండ ప్రాజెక్టే శరణ్యం

## తహాశీల్దార్ ఆఫీసు వద్ద రైతుసంఘం ధర్నా
## రాష్ట్ర బడ్జెట్ లో 2 వేల కోట్లు కేటాయించాలి
## పనులు పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలి








దొనకొండ ఫిబ్రవరి 20 పెన్ పవర్

మండలంలో మండల అభివృద్ధి కావడానికి వెలుగొండ ప్రాజెక్టు శరణ్యం అని రైతు సంఘం జిల్లా నాయకులు తాండవ రంగారావు అన్నారు. ఈరోజు దొనకొండ తహాశీల్ధార్ ఆఫీసు వద్ద జరిగిన ధర్నాకి రైతు నాయకులు కర్నాటి వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వెనుక బడిన పశ్చిమ ప్రకాశం జిల్లా ఆశా జ్యోతి అయిన శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు కి ఈసంవత్సరం ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో 2 వేల కోట్లు కేటాయించి , మొదటి టన్నెల్ ద్వారా నీరు విడుదల చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని తెలిపారు. దొనకొండ మండలంలో భూగర్భ జలాలు 400 నుంచి 700 అడుగుల లోతులో ఉండటం వలన కరువు విలయతాండవం చేస్తుందని , నిత్యం ప్రజలు వలసలు పోతేనే తిండి లేకపోతే పస్తులతో అలమట్టించడం జరుగుతుందని వెలుగొండ నీరు రావడం వలనే దొనకొండ అభివృద్ధి చెందుతుందని , వైసిపి,తెలుగుదేశం పార్టీలు ఓట్లు కోసం మాయమాటలు చెప్పడం తప్ప వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో పనిచేయడం లేదని అవేధన వ్యక్తం చేశారు. ప్రజలు కదలి ఆందోళనలు చేయడం వలన ద్వారానే వెలుగొండ పూర్తి ఆవుతుందని రైతు సంఘం పోరాట కార్యక్రమాన్ని సిద్దం చేసి ప్రాజెక్టు పూర్తి చేసి, నీరు విడుదల చేసేవరకు పోరాడుతుందని తెలిపారు. సిపియం దొనకొండ మండల నాయకులు చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ దొనకొండ 19 గ్రామాలలోని 17,000 ఎకరాల సాగుభూమికి పారుదల వెలుగొండ ప్రాజెక్టు డిజైన్ లో ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడ్డ దొనకొండ ప్రాంతాని సాగు,తాగు నీరు రావడం , భూగర్భ జలాలు పెరగడం జరుగుతుందని , దొనకొండ పారిశ్రామిక కారిడార్ కి కూడా నీరు అందించ వచ్చునని ఇంజనీర్లు తెలుపుచున్నారని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఈ ప్రాజెక్టు వలన ప్రజలకు కలుగుతుందని ఈ లాంటి ప్రాజెక్టు శంకుస్థాపన చేసి 30 సంవత్సరాలు అయినా వైసిపి,తెలుగుదేశం, కాంగ్రీసు పార్టీలు నిధులు కేటాయించడం పూర్తి చేయలేదని విమర్శించారు .ఇప్పటికైన తెలుగుదేశం ప్రభుత్వం స్పందించి ఈ బడ్జెట్ లో 2 వేల కోట్లు నిధులు కేటాయించి పూర్తి చేయాలని , లేకపోతే చలో అసెంబ్లీ పిలుపు ఇచ్చి పోరాడతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు బోరెడ్డి వెంకటరామిరెడ్డి, మల్లవరపు బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు , జి.వీరరాజు , ఎగ్గోని కోటేశ్వరరావు, ప్రభుదాసు, బొరిగొర్ల తిరపతయ్య , త్రిపరయ్య , ప్రభాకరరావు , పురుషోత్తమ కాశయ్య , మేకల నరశింహారావు పాల్గొన్నారు.

# బూచేపల్లి, ఆదిమూలపులను కలసిన రమణారెడ్డి



పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 20

దర్శి నియోజకవర్గపు శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ లను గురువారం నాడు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కె.వి.రమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు రమణారెడ్డికి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఆ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు ఈ సందర్భాన్ని పునస్కరించుకొని రమణారెడ్డి ఆయా నాయకులను కలసి శాలువాలు, బొకేలతో సత్కరించి తన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రమణారెడ్డి తో పాటు కంభం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై వెంకటేశ్వరరావు, జిల్లా వైయస్సార్ పార్టీ కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు భారీగా నిధులు కేటాయించాలని పొదిలిలో సిపిఎం ధర్నా






పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 20

రాబోయే బడ్జెట్ సమావేశాల్లో వెలిగొండ ప్రాజెక్టుకు భారీగా నిధులు కేటాయించి త్వర త గతిన ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ గురువారం నాడు పొదిలిలో సిపిఐ పార్టీ ధర్నా జరిపింది స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద కు చేరుకున్న సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల నిధులు కేటాయించాలని నినాదాలు చేశారు అలాగే పొదిలి, మర్రిపూడి మండలాలను కూడా వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని, పొదిలి పెద్ద చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు గా రూపొందించి సాగర్ నీటితో నింపే విధంగా అవసరమైన పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు వెంటనే ప్రభుత్వం ఆయా పనుల పట్ల అవసరమైన చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రజలతో కలసి ఉద్యమించాల్సి వస్తుందని సిపిఎం నాయకులు హెచ్చరించారు.

# శ్రీశైలం దేవస్థానంలో జరిగే శివరాత్రి వేడుకలకు వ్యాఖ్యాతగా పొన్నూరు శ్రీనివాసులుకు ఆహ్వానం




పొన్నూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 20

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానం లో ఈనెల 26వ తేదీ జరిగే మహాశివరాత్రి వేడుకలకు తనకు వ్యాఖ్యాతగా అవకాశం లభించినట్లు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో స్వామి వారికి జరిగే పాగాలంకరణ మహోత్సవానికి తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా శివరాత్రి నాడు జరిగే పాగాలంకరణకు తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నానని అన్నారు. మూడవసారి కూడా తనకు వ్యాఖ్యాతగా అవకాశం కల్పించిన శ్రీశైల దేవస్థానం వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. శైవ క్షేత్రాలలో ఎక్కడా లేని పాగాలంకరణ మహోత్సవం శ్రీశైల దేవస్థానంలో ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. జన్మలో ఒక్కసారైనా శ్రీశైల దేవస్థానంలో జరిగే పాగాలంకరణ మహోత్సవాన్ని ప్రతి ఒక్క భక్తుడు వీక్షించి తరించాలని కోరారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడిగా అటు సాహిత్య రంగంలో విశేషమైన కృషి చేస్తూ ఆధ్యాత్మిక రంగంలో ప్రకాశం జిల్లాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చి ఈ మధ్యకాలంలోనే తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో జరిగిన రథసప్తమి వేడుకలలో తిరుపతిలోని గోవిందరాజస్వామి దేవస్థానం ఐదు వాహన సేవలకు వ్యాఖ్యాతగా వ్యవహరించి, ప్రస్తుతం శ్రీశైల దేవస్థానం లో జరిగే శివరాత్రి వేడుకలలో మూడవసారి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులును ప్రకాశం జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, ప్రముఖ కవులు పాలూరి శివప్రసాద్, కె.ఎస్.వి. ప్రసాద్, షేక్ మహబూబ్ జాన్, గాయకులు ఐ.మురళీకృష్ణ, కల్లగుంట కృష్ణయ్య, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు నెమ్మాని సీతారామమూర్తి, చిలకపాటి రంగారావు, తదితరులు అభినందనలు తెలిపారు.

# మైనింగ్ మాఫియా కి అడ్డాగా కొండేపి

**- కొండేపి కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీపతి సతీష్ ఆరోపణ**



స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 19

మైనింగ్ మాఫియా కి అడ్డాగా కొండేపి నియోజకవర్గంలోని కొణిజేడు కొండలలో అత్యంత విలువైన ఇనుప ఖనిజం మైనింగ్ తవ్వకాలు జరిపి అక్రమంగా తరలిపోతుందని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీపతి సతీష్ ఆరోపించారు. కలెక్టర్ స్పందనలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందన కరువైందని ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అక్రమ మైనింగ్ ఆధారాలతో సహా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన రాత్రి.. పగలు నిర్విరామంగా పదుల సంఖ్యలో టిప్పర్లు తిరుగుతూ లక్షల విలువ చేసే మట్టి తరలిస్తున్నారని తద్వారా భారీ అగాధాలు ఏర్పడి వర్షపు నీరు చేరి పశువులు పిల్లలు చనిపోయే ప్రమాదం ఉందని చెప్పినా కూడా అధికారులు తూతూ మంత్రంగా ఒకటి రెండు టిప్పర్లను సీజ్ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. సింగరాయకొండ పరిసర ప్రాంతాలలో, శానంపూడి లో వల్లూరు చెరువు వెనక అనేక ఎకరాల్లో ప్రొక్లైనర్లతో వేల క్యూబిక్ మీటర్ల తవ్వుతున్నారని కంచే చేను మేస్తే ఎవరికి చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. నాయకుల అండదండలతోనే అధికారుల కనుసైగల్లోనే అక్రమార్కులు మైనింగ్ మాఫియా తో పెట్రేగి పోతున్నారని అనేక పత్రికలలో కథనాలు వచ్చిన ఆధారాలు ఇచ్చిన అధికారులు నిమ్మకు నీరెత్తి ఉండటానికి కారణమేమిటో తమకు అర్థం కావడం లేదని అన్నారు.ఇదే విధంగా కొనసాగితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ దగ్గర ధర్నాకు దిగుతామని సతీష్ హెచ్చరించారు.

# గాయపడిన గురుకుల విద్యార్థిని పరామర్శించిన మంత్రి డా. స్వామి



స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 20

గాయపడి ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల పాఠశాల విద్యార్థిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గురువారం నాడు పరామర్శించారు. టంగుటూరు మహాత్మజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 5 తరగతి విద్యార్థి మధు మోహన్ వేడిపాలు మీద పడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మంత్రి అధికారులతో మాట్లాడి విద్యార్థిని ఒంగోలు కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని, సీఎం.ఆర్. ఎఫ్ నిధులతో విద్యార్థికి మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి తెలిపారు. అధికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ ఘటనలో సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.

# 21న సామాజిక తనిఖీ గ్రామ సభలపై ప్రజా వేదిక నిర్వహణ

**కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుంచి ప్రజా వేదిక ప్రారంభం.**

**కార్యక్రమంలో పాల్గొననున్న ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్, డీఈవో ఏపీ డి తదితరులు.**

**మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని విజ్ఞప్తి.**

**కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**



కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 20

కొమరోలు మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో 2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష నిర్వహించేందుకు ఈ నెల 21వ తేదీ శుక్రవారం కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజావేదిక( ఓపెన్ ఫోరం) నిర్వహించనున్నట్లుగా కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు. 2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు మండలంలోని 14 గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులు, వాటి నాణ్యత, అందుకు విడుదలైన నిధులు, వాటిల్లో ఖర్చు చేసిన నిధులు, వినియోగించిన కూలీల సంఖ్య, వారికి చెల్లించిన కూలీల మొత్తము, వంద రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న కుటుంబాలు తదితర అన్ని అంశాలతో వివరాలు సేకరించినందుకు ఈనెల 13వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కొమరోలు మండలంలోని 14 గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామ సచివాలయాల ప్రాంగణాలలో 16వ సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. ఆ సందర్భంగా సేకరించిన వివరాలతో ఈ నెల 21వ తేదీ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఆ కార్యక్రమంలో పంచాయతీల వారీగా జరిగిన పనులు వాటికి సంబంధించిన అన్ని వివరాలను వివరించనున్నారు. అంతేకాక అమలు జరిగిన ఉపాధి హామీ పథకం పనుల నాణ్యత తో పాటు ఎక్కడైనా అవినీతి ఆరోపణలు వచ్చినట్లయితే వాటిపై కూడా చర్చిస్తారని తెలిపారు. ప్రజావేదిక కార్యక్రమానికి ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్, డీఈవో, ఏపీ డి తదితర అధికారులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు .కావున ప్రజా వేదిక కార్యక్రమానికి కొమరోలు మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ,ఉపాధి హామీ పథకం ఏపీఓ, సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రమణారెడ్డిని సత్కరించిన వైసీపీ నాయకులు

పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 20

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన కె.వి.రమణారెడ్డిని గురువారం నాడు వైసీపీ యువ నాయకులు సత్కరించారు రమణారెడ్డిని కలిసిన మాదాల వారి పాలెం గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకులు ఆయన నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు అలాగే పార్టీ పటిష్ట త కోసం తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు చెప్పారు ముందుగా రమణారెడ్డిని శాలువా, పూలదండతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కంభం మార్కెట్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వరరావు తో పాటు వైసీపీ యువ నాయకులు కాము నూరి వెంకట్రావు, కాము నూరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్లో ప్రజలకు మాయ మాటలు..
# సంపన్నులకు డబ్బు మూటలు...



## గుడ్లూరు ర్యాలీలో నినదించిన సీపీఎం.



**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 20:**
ఇటీవల కేంద్రము ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలకు మాయ మాటలు చెప్పి, కార్పొరేట్లకు డబ్బు మూటలు వెదజల్లిందని సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు కేంద్ర బడ్జెట్ ను దుయ్యబట్టారు. బడ్జెట్ ని వ్యతిరేకిస్తూ, గుడ్లూరులో సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలు సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్, పేదలకు మాయ మాటలతో గారడి చేసి, సంపన్నులకు కార్పొరేట్ వర్గాలకు డబ్బు మూటలు కట్టబెట్టిందని, ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, విభజన హామీలు నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వ్యవహరించిందని ఆయన అన్నారు. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి పై ఊసే లేదని ఆయన అన్నారు. వ్యవసాయ రంగం, ఉపాధి హామీ పథకం, విద్యా వైద్య రంగాలు, ఆహార భద్రత, ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సంక్షేమ కోసం బడ్జెట్లో భారీ స్థాయిలో నిధులు తగ్గించారని, ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. బడ్జెట్ను సవరించి, వ్యవసాయానికి ఉపాధి హామీకి, విద్యా వైద్య రంగాలకు నిధులు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనిల్ అంబానీకి 53 బ్యాంకులలో 49 వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకుంటే, 450 కోట్లతో సెటిల్మెంట్ చేశారంటే, ప్రభుత్వం సంపన్నుల ప్రభుత్వమా లేదా పేదల ప్రభుత్వమా ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ఇది ముమ్మాటికి సంపన్నుల కోసం కార్పొరేట్ ల కోసం ఉన్న ప్రభుత్వం బడ్జెట్ కూడా అదే తీరులో ఉందని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శులు కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, పూసల పాలయ్య, సిపిఎం సీనియర్ నాయకులు మద్ది శెట్టి జాలయ్య , దామా కృష్ణయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు కొప్పో లు నారాయణ, తిరుపాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, బీరకాయల వెంకటేశ్వరరావు, బాల కోటయ్య, ఐద్వా నాయకులు, సుంకర విజయ లక్ష్మి, పొందురి కొండమ్మ, పి.కోటమ్మ, సుబ్బరత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి పోలీసు స్టేషన్కు కూలింగ్ వాటర్ డిస్పెన్సర్ ను బహుకరించిన హమీద్



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 20**
పొదిలి పట్టణంలోని హమీద్ ఎలక్ట్రానిక్స్ అధినేత షేక్ అబ్దుల్ హమీద్ గురువారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ కు కూలింగ్ వాటర్ డిస్పెన్సర్ ను బహుకరించారు వేసవికాలం వస్తున్న దృష్ట్యా స్టేషన్ కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులతోపాటు స్టేషన్ సిబ్బంది కి మంచి నీటి సౌకర్యం కొరకు ఆయన కూలింగ్ వాటర్ డిస్పెన్సర్ ను బహుకరించారు ఈ మేరకు ఆయన పొదిలి పోలీసు సబ్ఇన్స్పెక్టర్ వివేమనను కలసి కూలింగ్ వాటర్ మిషన్ అందజేశారు తమ పోలీసు స్టేషన్ కు కూలింగ్ వాటర్ మిషన్ అందజేసిన అబ్దుల్ హమీద్ ను ఎస్ ఐ వేమన కృతజ్ఞతలు తెలిపారు.

## సివిల్ సప్లై హమాలీలకు పెరిగిన కూలీ రేట్ల జీవోను - వెంటనే ఇవ్వాలి



**దొనకొండ ఫిబ్రవరి 20 పెన్ పవర్**
మండల కేంద్రంలో ఏపీ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు దొనకొండ మండల కార్యదర్శి గుడిమెట్ల ఆదం ఆధ్వర్యంలో సివిల్ సప్లై గోడౌన్ వద్ద పెంచిన కూలీరెట్లను జీవోను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పౌరసరఫరాల గోడౌన్ లో లోడింగ్ అన్లోడింగ్ పనిచేస్తున్న హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 నుండి 27 రూపాయలు కూలీలు పెంచడం జరిగింది. పెంచినట్లు ప్రభుత్వ జీవో ఇవ్వకపోవడంతో పెంచిన కూలీ రేట్లు అమలు కావడం లేదని అన్నారు. పెరిగిన రేట్లు 14 నెలలుగా రావడంలేదని అన్నారు. పెరిగిన కూలి రేట్లు మరియుఏరియర్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెరిగిన కూలీలు ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సమ్మెకు కూడా వెనుకడం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల చిన్న వెంకటేశ్వర్లు, దారం నరసింహారావు, పోరుమామిళ్ల కోటేశ్వరావు,కటికల రాజయ్య, సుంకేసుల చెన్నయ్య, పొంగిపోయిన పెద్ద గురవయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

**లబ్ధిదారులకు సూచనలు సలహాలు ఇచ్చిన బీసీ కార్పొరేషన్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు.**
**కొమరోలు మండలం నల్లగుంట్ల పుల్లారెడ్డిపల్లి గ్రామాలలో పర్యటించిన ఈ డి**
**ఉపాధి హామీ పనులను పరిశీలించిన వెంకటేశ్వరరావు.**





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 20**
బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరు కానున్న రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ముప్పురి వెంకటేశ్వరరావు కోరారు. బీసీ కార్పొరేషన్ రుణాల కొరకు కొమరోలు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 267 మంది లబ్ధిదారులు ఇటీవల దరఖాస్తులు చేసుకున్నారు. అందిన దరఖాస్తులను బుధవారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మస్తాన్వలి అధ్యక్షతన నిర్వహించిన అధికారులు, బ్యాంకు మేనేజర్ల సమావేశంలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు. కాగా బీసీ కార్పొరేషన్ల గుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చేందుకు మరియు ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేయుటకు వీలుగా జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు గురువారం నల్లగుంట్ల, పుల్లారెడ్డి పల్లె గ్రామాలలో పర్యటించారు. ఆ సందర్భంగా తాము గేదెల పెంపకం కోసం దరఖాస్తులు చేసుకున్నామని కొందరు లబ్ధిదారులు తెలియజేయగా, అందుకు ఆయన సూచనలు సలహాలు ఇస్తూ, ప్రభుత్వం ద్వారా మంజూరైన గేదెలను పెంచుకొని వాటి ద్వారా లబ్ధి పొందాలని, అంతేకానీ వాటిని విక్రయించరాదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లబ్ధిదారులు యూనిట్లను విక్రయిస్తే వారి రుణాలు రద్దుచేసి రికవరీ చేయవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అలాగే మిగిలిన యూనిట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో కూడా ఆయన మాట్లాడి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం పుల్లారెడ్డి పల్లె గ్రామ పొలాల్లో అమలు జరుగుతున్న ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు .ఆ కార్యక్రమంలో కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ,ఏపీఓ మహాలక్ష్మి దేవితో పాటు పలువురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## శర్మ కళాశాల విద్యార్థి ఉదయ తేజకు జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి

**- శర్మ కళాశాలకు గర్వకారణం ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు**





**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**
భారత రాజ్యాంగం - ప్రాథమిక హక్కులు అనే అంశంపై ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల ఆధ్వర్యంలో ఇటీవల డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో ఒంగోలు సీ ఎస్ ఆర్ శర్మ కళాశాల బి. ఏ మొదటి సంవత్సరం విద్యార్థి ఎస్ ఉదయ తేజ ప్రథమ బహుమతిని సాధించడం పట్ల శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం శర్మ కళాశాలలో ఏర్పాటైన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు ఉదయ తేజను అభినందించారు. వ్యాసరచన పోటీలో శర్మ కళాశాల విద్యార్థి ప్రథమ బహుమతి సాధించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు, ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి విజేత ఎస్ ఉదయ తేజ ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సతీమణి నాగసత్యలత.. ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల యాజమాన్య ప్రతినిధుల చేతుల మీదుగా 10 వేల 116 రూపాయల నగదు బహుమతిని..ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతిని సాధించిన ఉదయ తేజకు శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావుతో పాటు కళాశాల పాలక వర్గ ప్రతినిధులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సహచర విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 20**
పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని క్లస్టర్ కోఆర్డినేటర్ ( ఏపీ ఎన్జీసి ) శశిభూషణ్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం పెంచడం పరిరక్షించడం ద్వారానే పర్యావరణాన్ని కాపాడుకోగలమని ఆయన అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి నేతృతంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు రంగారెడ్డి, విజయలక్ష్మి, పీడీ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి లోనే మహిళలకు సరైన ప్రాతినిధ్యం

**బెల్లంకొండ విజయలక్ష్మి స్పష్టం**



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 20**
భారతీయ జనతా పార్టీలోనే మహిళలకు సరైన గుర్తింపు , ప్రాతినిధ్యం లభిస్తుందని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి చెప్పారు గురువారం నాడు ఆమె పొదిలిలో మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఒక మహిళ ను ఎంపిక చేయడం పట్ల ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేశారు నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీలో మహిళలకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు మొదటిసారిగా శాసన సభ్యురాలుగా ఎన్నికైన ఒక మహిళ కు ఢిల్లీ ముఖ్యమంత్రి స్థాయి అత్యున్నత పదవి కేటాయించడం ఇందుకు నిదర్శనమని విజయలక్ష్మి చెప్పారు అలాగే ఎంతో కీలకమైన భారత ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ కొన సాగుతున్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ఉదాహరించారు అంతేగాక భారత అత్యున్నత మైన రాష్ట్రపతి పదవి కూడా ఒక మహిళకు ఇవ్వడం భారతీయ జనతా పార్టీ మహిళలకు ఇస్తున్న అపురూపమైన గౌరవమని విజయలక్ష్మి చెప్పారు నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని, ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆమె తెలిపారు

## విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు

**- శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**
**- సచివాలయాల్లో అడ్మిన్లు బాధ్యతగా వ్యవహరించాలి**



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 20**
సచివాలయాల సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, సచివాలయాలలో అడ్మిన్లు బాధ్యతగా వ్యవహరిస్తూ అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం అమరావతి గ్రౌండ్స్ లో మున్సిపాలిటీ సచివాలయ సిబ్బందితో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కళాశాలలు, పాఠశాలల వద్ద మహిళా పోలీసులు విద్యార్థినిలకు అసౌకర్యం లేకుండా రక్షణ కల్పించేలా చొరవ చూపించాలని అన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని,అక్రమ లేవట్లపై కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. నిబంధనల మేరకు వెంచర్లు వేసేలా అందులో రోడ్లు, డ్రైనేజీ, లైట్లు వంటి సౌకర్యాలు ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా టాక్స్ కట్టి అనుమతి తీసుకోవాలని, అలా చేయకుంటే తొలగించాలని, ఈఆరు నెలల కాలంలో మున్సిపాలిటీకి ఫ్లెక్సీల ఏర్పాటు ద్వారా రూ. 2.25 లక్షల ఆదాయం వచ్చిందని ఈవిధానాన్ని కొనసాగించాలని అన్నారు. 20 వార్డులలో ఆక్రమణలు ఏమైనా ఉంటే ఈనెలాఖరులోపు గుర్తించి విధిగా అధికారులకు సమాచారం ఇవ్వాలని, పక్కా గృహాల నిర్మాణం కోసం పొజిషన్ సర్టిఫికెట్లను ఇబ్బందులు పెట్టకుండా అందజేయాలని అన్నారు. సమావేశంలో పలువురు అధికారులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# 59.42 లక్షలతో 137 ఉపాధి హామీ పథకం పనులు అమలు

## 16 కుటుంబాలకు కల్పించిన వందరోజుల పని దినాలు





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 20**

కొమరోలు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో 2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 59 లక్షల 42 వేల రూపాయలతో 137 పనులు చేపట్టినట్లుగా డిఆర్పి సిహెచ్ మహేష్ వెల్లడించారు .కొమరోలు గ్రామపంచాయతీకి సంబంధించిన 16వ సామాజిక తనిఖీ గ్రామ సభను కొమరోలు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవరశెట్టి బ్రహ్మయ్య, కొమరోలు ఎంపీటీసీ మూడు ఎం తిరుపతి రాజు , పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్య, కొమరోలు గ్రామ సచివాలయం 2,3 కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు ,డి ఆర్ పి మహేష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా కొమరోలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ, కొమరోలు మండలంలో 2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులు, విడుదలైన నిధులు ,ఖర్చు చేసిన నిధులు ,పనుల నాణ్యత, కూలీలకు చెల్లించిన మొత్తము, వంద రోజుల పని దినాలు కల్పించిన కుటుంబాలు ,తదితర అంశాల సేకరణ పై ఈనెల 13వ తేదీ నుంచి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లో సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహించారని ,కొమరోలు గ్రామపంచాయతీ సంబంధించిన సామాజిక తనిఖీ గ్రామ సభ గురువారం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. సామాజిక తనిఖీ గ్రామ సభలో వివరించిన వివరాలపై ఏవైనా అభ్యంతరాలు, సలహాలు సూచనలు ఉంటే తెలియజేయాలని ఆయన కోరారు. అనంతరం డిఆర్పి మహేష్ మాట్లాడుతూ కొమరోలు గ్రామపంచాయతీలో 2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 మార్చి 30వ తేదీ వరకు 59 లక్షల 42 వేల రూపాయలతో 137 పనులు నిర్వహించారన్నారు .వాటిల్లో 22 ఇంకుడు గుంతలు, 6 కొండ దిగువన కందకాలు, ఒక చెక్ డ్యామ్, ఒక పాఠశాల ఆవరణలో ప్లాంటేషన్, ఫారం ఫండ్ ఒకటి, తదితర పనులు చేపట్టారని, అంతేగాక పంచాయతీరాజ్ శాఖలో 5 పనులు చేపట్టినట్లుగా ఆయన తెలిపారు .కొమరోలు గ్రామపంచాయతీ పరిధిలో 1563 జాబ్ కార్డులు ఉండగా ,వాటిల్లో 497 జాబ్ కార్డులు పనులకు వినియోగించినట్లుగా తెలిపారు. 16 కుటుంబాలకు వంద రోజుల పని దినాలు కల్పించినట్లుగా ఆయన చెప్పారు. 137 పనులలో 64 పనులకు కొలతల పుస్తకాలు నిర్వహించారని తెలిపారు. 119 పనులకు చెక్ మెజర్మెంట్ జరిగిందని ,మిగిలిన పనులకు చెక్ మెజర్మెంట్ జరగలేదని సామాజిక తనిఖీ కార్యక్రమంలో స్పష్టమైనట్లుగా ఆయన చెప్పారు. చేపట్టిన ప్రతి పని వద్ద నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని, అందులో జరిగిన పని వివరాలు విడుదలైన నిధులు ఖర్చు చేసిన నిధులు తదితరు వాటిని డిస్ప్లే చేయవలసి ఉన్నదని తెలిపారు. ఉపాధి హామీ పథకం 497 జాబ్ కార్డు లకు ఎన్ని దినాలు పనులు కల్పించారు, ఇంకా పనులు చేసుకోవలసిన వెసులుబాటు తదితర అంశాలను జాబ్ కార్డులలో నమోదు చేయవలసి ఉన్నట్లుగా ఆయన వివరించారు .ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 14 రకాల రికార్డులతో వర్క్ ఫైల్ నిర్వహించవలసి ఉన్నదని, అయితే 3 రకాల రికార్డులు మాత్రమే నిర్వహించినట్లుగా స్పష్టమైనదని తెలిపారు .ఆ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ కే శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్లు బద్వేలి నారాయణరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గురు ప్రసాద్, రమ్యశ్రీ, మూడు గ్రామ సచివాలయాల సిబ్బంది ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు .కాగా ఈనెల 13వ తేదీ నుంచి మండలంలో ప్రారంభమైన సామాజిక తనిఖీ గ్రామ సభల్లో భాగంగా గురువారం కొమరోలు మండలంలోని నల్లగుంట్ల, బ్రాహ్మణపల్లి, పుల్లారెడ్డిపల్లి దద్దవాడ, కొమరోలు గ్రామపంచాయతీల లో గ్రామ సభలను నిర్వహించినట్లుగా ఎంపీడీవో మస్తాన్వలి తెలిపారు.

# 510 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి,దంత పరీక్షలు







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 20**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మంగమూరు డొంక లోని నారాయణ సి ఓ, ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులకు గురువారం స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి, డాక్టర్ అశోక్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ వారి సహకారంతో 510 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి.. దంత పరీక్షలు నిర్వహించారు. క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్.. పాఠశాల ప్రిన్సిపల్ లయన్ సయ్యద్ నాగుర్ వలి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల ద్వారా విద్యతోపాటు, సేవా కార్యక్రమాల్లో కూడా ముందు వరుసలో ఉంటాయని తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని నారాయణ గ్రూప్ ఏజీఎం నర్రావుల పెద్దారెడ్డి ప్రారంభించగా స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి డాక్టర్ అశోక్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ వారి సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు కంటి దంత సంబంధిత ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ లయన్ డాక్టర్ షాకీర్, సీనియర్ లయన్స్ సభ్యులు లయన్ మహంకాళి వెంకట శేషయ్య, క్లబ్ సెక్రటరీ లయన్ డాక్టర్ మీరావాలి, ట్రెజరర్ లయన్ దాసరి కరుణాకర్, సభ్యులు లయన్ మల్లికార్జున్ రెడ్డి లు పాల్గొన్నారు.

# మూడవరోజు కొనసాగిన జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు.







**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 20:**

మండల కేంద్రమైన గుడ్లూరులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంగన్వాడీ కార్యకర్తలకు మూడవరోజు శిక్షణ తరగతులు గురువారం కొనసాగాయి. స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎం.గోవర్ధన్ జ్ఞానజ్యోతి కార్యక్రమం గురించి అంగన్వాడీ కార్యకర్తలకు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం జ్ఞానజ్యోతి 120 రోజుల అంగన్వాడి సర్టిఫికెట్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శారీరక స్థూల కండరాల అభివృద్ధికి చేయవలసిన కృత్యాలు, .భాషాభివృద్ధి మరియు మేధావివృద్ధికి సంబంధించిన కృత్యాలను వివరించారు. తదనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియపరుస్తూ వివిధ రకాల ఆకృతులను చిత్రలేఖనం ద్వారా గీసి, వాటి పూర్తి సమాచారాన్ని షీట్ పై లికించి చూపారు. ఈ కార్యక్రమంలో క్లాస్ బోధకులుగా టీ.చంద్రశేఖర్. కే.విజయ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కామేశ్వరి. నీలాంబరి, గుడ్లూరు జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం రామ్మోహన్, అందరూ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలి

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

### తాసిల్దార్ కి వినతి పత్రం




**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20**

ఈనెల 24 నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2025- 26 సంవత్సరం నకు ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల నిధులు కేటాయించి, వచ్చే వరద సీజన్ నాటికి నీరు విడుదల చేయాలని కోరుతూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి . అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో 2000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మొదటి టన్నెల్ నిర్మించడం పూర్తయిందని, హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం, గేట్లు బిగించడం పూర్తయిందని . ఇక మిగిలింది వెలుగొండ నిర్వాసితులకు ఆర్ -ఆర్ ప్యాకేజీ పరిహారం చెల్లింపు మాత్రమే మిగిలిందని, ఇక మిగిలింది చాలా స్వల్పమైన నిర్మాణ పనులు మాత్రమే పెండింగ్ లోఉన్నాయని అన్నారు. ప్రధానమైన భాగం నిర్వాసితుల పరిహారం మాత్రమేనని పేర్కొన్నారు. వచ్చే సీజన్ నాటికి నీరు విడుదలకు అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో తక్షణం నీరు విడుదలకు అవకాశం ఉన్న ఏకైక ప్రాజెక్టు పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు మాత్రమే అని అన్నారు. వరద సీజన్లో కొన్ని వందల టిఎంసిల నీరు సముద్రం పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పోలవరం పై ఉంచిన శ్రద్ధలో సగ భాగమైన వెలుగొండపై శ్రద్ధ ఉంచాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం 2025 వరద సీజన్ నాటికి వెలుగొండ జలాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె అరుణ్ , టి అంజన్ కుమార్, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుమలరావు, పి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు బి నర్సింలు డి శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడి సమావేశాలు నామమాత్రపు కేటాయింపులు

**- సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాస్ ఆక్షేపణ**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 20**



ఒంగోలు నగరపాలక సంస్థ సమావేశాల నిర్వహించిన తీరు, నిధుల కేటాయింపుల పట్ల సిపిఎం నగర కమిటి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం ఉదయం 11గంటలకు నిర్వహించవలసిన కౌన్సిల్ బడ్జెట్ సమావేశం 3 గంటల ఆలస్యంగా 2 గంటలకు చేపట్టడం వెనుక రాజకీయ గోప్యత ఉన్నట్లు ఆయన ఆరోపించారు. మంత్రి, ఎంఎల్ఏ మెప్పు పొందేందుకు జాప్యం చేయడం తప్ప వేరే కారణం లేదన్నారు. ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్; పై పూర్తి స్థాయి చర్చ జరగకుండా,సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా;సమావేశం ముగించటం పట్ల ఆక్షేపించారు. కేవలం బడ్జెట్ ను ఆమోదించు కోవడం కోసం నిర్వహించేందుకు నిర్దేశించే విధంగా రూపకల్పన చేసినట్లు ఆరోపించారు.బడ్జెట్ లో రూపొందించిన అంశాలపై వరుస క్రమంలో చర్చించకుండా, సభ్యులను చర్చలకు తావివ్వకుండా ఏకపక్షంగా కౌన్సిల్ నిర్వహించడం అనుమానాలకు తావిస్తున్నట్లు ఆరోపించారు. రూ 210 కోట్లతో రూపొందిన బడ్జెట్ ఏమాత్రం ప్రజామోదం కాదన్నారు. ప్రధానంగా, తాగునీరు, పారిశుద్ధ్యం కు కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవన్నారు. శివారు ప్రాంతాల మౌలిక వనరుల అభివృద్ధి గురించి బడ్జెట్ లో ఎటువంటి ప్రస్తావన లేకపోవడం విచారకరమన్నారు. నగర సామగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని నగర కమిటీ తరపున ఆయన డిమాండ్ చేశారు. మురికివాడల అభివృద్ధికి 40శాతం నిధులు కేటాయించాలని, పారిశుద్ధ్య సిబ్బందికి వేతనాలు పెంచేందుకు బడ్జెట్ లో అదనపు నిధులు కేటాయించాలని, శివారు ప్రాంతాలలోశాశ్వత ప్రాతిదికన పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు

# విధుల నిర్వహణలో అలసత్వమా... ఊరుకునేదే లేదు...!

## జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి





**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

విధుల నిర్వహణలో అధికారులు , సిబ్బంది ఎటువంటి అలసత్వం వహించిన ఊరుకునేదే లేదని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి హెచ్చరించారు గురువారం నాడు పొదిలి మండల పరిషత్ కార్యాలయంలో పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాల పశుసంవర్ధక శాఖ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి మాట్లాడుతూ మూడు మండలాలకు చెందిన పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బందిపై మండిపడ్డారు విధుల నిర్వహణలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు జిల్లాలో బర్డ్ ఫ్లూ అనుమానంతో ప్రజలు చికెన్ కొనుగోలు చేయడం లేదని ఆమె చెప్పారు అయితే జిల్లాలో ఎక్క డా బర్డ్ ఫ్లూ లేదని ఈ విషయాన్ని ప్రజలకు వివరించడంలో పశుసంవర్ధక శాఖ నిర్లక్ష్య వైఖరి అవలంబించడం ఏమిటని ఆమె ప్రశ్నించారు బర్డ్ ఫ్లూ పుకార్ల వల్ల కోళ్ల వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నారని అందువల్ల పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది అటువంటి అపోహలు తొలగేలా చూడాలన్నారు పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది తమ విధుల నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించినప్పటికీ అటువంటి వారిపై చర్యలు తప్పవని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పొదిలి, మర్రిపూడి, కొనకలమిట్ల మండలాలకు చెందిన పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 21న కొమరోలు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

***ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత.***

***గిద్దలూరు లోని 132/33 సబ్ స్టేషన్ లో ఏర్పడిన సాంకేతిక లోపాలను నివారించేందుకు చర్యలు.***

***కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు.***



కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 20

కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నెల 21వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. గిద్దలూరు లోని 132/ 33 విద్యుత్ సబ్స్టేషన్లో ఏర్పడిన సాంకేతిక లోపాలను నివారించేందుకు వీలుగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపి చేస్తున్నట్లుగా గిద్దలూరు విద్యుత్ శాఖ డీఈఈ బి శేషగిరిరావు ప్రకటించారని కొమరోలు ఏఈ తెలిపారు.అందులో భాగంగా కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని, అందువల్ల వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు కోరారు.

# ఆర్వో ప్లాంట్ ప్రారంభం






**పీసీ పల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 20**

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సిఎస్ఆర్ చొరవలో భాగంగా పీసీ పల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కు ఆర్వో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను అందించింది. గురువారం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి సంస్థ వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, రీజినల్ జనరల్ మేనేజర్ కె ఎస్ ఆర్ చక్రవర్తి మరియు ఇతర కంపెనీ అధికారులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు తాగునీటి సమస్యతో బాధపడుతున్న పాఠశాలకు వాటర్‌ప్లాంట్‌ను అందించిన కోరమాండల్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఫ్లోరైడ్‌తో నీరు కలుషితమై చాలా కుటుంబాలు ఫ్లోరైడ్ నీరు తాగి కిడ్నీ సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. కోరమాండల్ నాణ్యమైన ఎరువుల వ్యాపారం చేయడమే కాకుండా సమాజం మరియు రైతు సమాజానికి మద్దతుగా అనేక సిఎస్ ఆర్ కార్యక్రమాలను కూడా



చేస్తోందని ఆయన అన్నారు. కోరమాండల్ ఉపాధ్యక్షులు శ్రీ జివి సుబ్బారెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనమే విద్యగా భావించిన ఉపాధ్యాయులను విద్యార్థులందరూ స్మరించుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులందరూ బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సేంద్రియ ఎరువులు, రసాయనిక ఎరువులు ఒకదానికొకటి పరిపూరకరమైనవని, రైతులు సమీకృత పోషకాల నిర్వహణకు పూనుకోవాలని, భవిష్యత్ వ్యవసాయానికి భూసారాన్ని పెంపొందించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఎన్.హరి, డివిజనల్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.మోహన్ కుమార్, రిటైల్ జడ్.ఎం.సురేష్ రెడ్డి, మార్కెటింగ్ అధికారులు, అగ్రనామిస్టు, ఇతర కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

# ఎవరికి నీళ్ళకి ఇబ్బంది రాకూడదు





**వి వి పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

వచ్చేది ఎండాకాలం అని దృష్టిలో ఉంచుకొని నీళ్లకి ఇబ్బంది అవుతుందని మస్తాన్ ఆధ్వర్యంలో దొనకొండ వి వి పురం లో చేతిపంపు బోరింగ్ నీళ్లు రాక ఇబ్బంది ఉండటంతో ఈరోజు బోరింగ్ బాగు చేయించి విధి ప్రజలకి నీళ్ళు అందించడం జరిగింది. వి వి పురంలో ఉన్నటువంటి మిగతా 5 బోరింగ్ లు కూడా చెక్ చేసి నీళ్ళు అందించడం జరిగినది ఎవరికి నీళ్ళకి ఇబ్బంది రాకూడదని ఈరోజు చేతిపంపు బోర్లను బాగు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్వర్ వి వి పురం తెలుగు యువత మలపోలు చెన్నయ్య రాయన కోటేశ్వరరావు చెన్నారావు వెంకటేశ్వర్లు శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పటల్లో వైద్య నిబంధన అమలు చేయాలి



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 20:**

పల్నాడు జిల్లాలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి ఆదేశించారు. అన్ని ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగిన సి సెక్షన్ ఆపరేషన్ల ఆడిట్ లో భాగంగా గురువారం స్థానిక శ్రేయ ఐ వి ఎఫ్ సెంటర్ ను,ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ జరిగిన సి - సెక్షన్ డెలివరీస్ రికార్డులను పరిశీలించినారు. సి –సెక్షన్ జరుగుటకు గల కారణములను, పరిశీలించి వీలైనంతవరకు సి సెక్షన్ డెలివరీస్ తగ్గించవలసినదిగా సూచించినారు. తదుపరి స్కాన్ సెంటర్ ను పరిశీలించి నిబంధనలకు లోబడి అన్ని మార్పులు సరి చేసుకోవలసినదిగా సూచించినారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రుల వారు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారము రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్స్ సకాలంలో చేసుకోవలియునని, ఏ విధమైన లోపాలు గుర్తించిన శాఖపరమైన ఉంటాయని హెచ్చరించినారు. కార్యక్రమంలో నీలకంఠేశ్వరరావు, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు

# 2000 కోట్లు కేటాయించాలి

### బేస్తవారిపేట తహశీల్దారుకు ప్రజా సంఘాల విజ్ఞప్తి

**బెస్తవారిపేట, పెన్ పవర్ ఫిబ్రవరి 20:**

ప్రకాశంజిల్లా కమిటీ పిలుపుమేరకు పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2025 సంవత్సరం బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించవలసిందిగా కోరుతూ ప్రజాసం ప్రజా సంఘాల నాయకులు బేస్తవారిపేట తాసిల్దార్ కు గురువారం వినతి పత్రం పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు ఎస్.కె అన్వర్, ప్రజా సంఘాల నాయకులు భూదాల ఆనంద్ ,భూతపాటి అమృత రాజు, గన్నెపుడి అబ్రహం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మొదటి సొరంగంలో రోడ్డుగా ఏర్పాటుచేసిన మట్టిని తొలగించడము, ఫీడర్ కాలువ మరమ్మత్తులు నిర్వహించడం,నిర్వాసితులకు ఆర్ %ఇ%ఆర్ ప్యాకేజీ చెల్లించడం, మొదలగు స్వల్పమైన నిర్మాణ పనులు పెండింగులో వున్నాయి. సదరు పెండింగులో వున్న నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు తక్షణమే 2 వేల కోట్ల రూపాయలు అవసరం వుందని నిపుణులు సూచిస్తున్నారు. 2025-2026 సంవత్సరంనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో ప్రాజెక్టు కోసం 2 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని,వెనుకబడిన పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజల చిరకాల వాంఛ, ప్రజల ఆషాజ్యోతి అయిన శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది? మా బ్రతుకులు ఎప్పుడు బాగుపడతాయి? అని కళ్ళలో ఒత్తులు ఏర్పాటు చేసుకుని అన్ని తరగతుల ప్రజలు ఎదురుచూస్తున్నారు. మా హయాంలోనే ప్రాజెక్టు పూర్తి చేస్తాం అంటూ ఎన్నికల సందర్భాల్లో హామీలు ఇస్తున్నారు, ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప ప్రాజెక్టు పూర్తి కావడం లేదు. మొదటి సొరంగం పూర్తి అయింది. ఫీడర్ కాలువ 2018 సంవత్సరంలోనే పూర్తయ్యింది,



నిర్వాసితులకు ఆర్%ఇ%ఆర్ ప్యాకేజీ చెల్లించినట్లయితే నీరు విడుదలకు అవకాశం వున్నది.వరద సీజన్లో కొన్ని వందల టియంసిల నీరు వృధాగా సముద్రం పాలవుతున్నది. మరోవైపు వర్షాభావం వల్ల పంటలు ఎండి రైతులు అప్పుల పాలుకావడం, ప్రజలు నిరంతరం వలసలలో వుండటం పశ్చిమ ప్రకాశం ప్రజల సహజ జీవన విధానంగా వున్న పరిస్థితి అందరికీ తెలిసిన విషయమే. ఈ ప్రాజెక్టును పూర్తిచేసి నీటిని విడుదల చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ నాయకులు తిరుపతయ్య ఆటో వర్కల్ నాయకులు, అంజి చిన్నం రామాంజనేయులు, డి అశోక్ కుమార్ పంచాయతీ వర్కర్ సీనియర్ నాయకులు తప్పేట సైమన్, ప్రవీణు, శ్యాము తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై నిరసన



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 20**

కేంద్రం ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంపన్న వర్గాలకు వరాలు, కార్మికులు వ్యవసాయ కూలీలు పేదలకు భారాలు వేసేటట్లుగా ఉందని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ ఆఫీస్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై నిరసన తెలిపారు . కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంపన్న వర్గాలకు మాత్రమే వరాలు ఇచ్చేటట్లుగా, పేదలు,వ్యవసాయ కూలీలు, కార్మికులకు భారాలు వేసే విధంగా నష్టం చేకూర్చే విధంగా ఉందని జివిబి కుమార్ పేర్కొన్నారు. ఈ బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి 2లక్షల కోట్లు కేటాయించాల్సిన ఉండగా, 86వేలు కోట్లు మాత్రమే కేటాయించిందని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి, మహిళా శిశు సంక్షేమానికి గత బడ్జెట్ కంటే 5 శాతం నిధులు పెంచాల్సి ఉండగా తగ్గించిందని అన్నారు. విద్య, ఆరోగ్య రంగానికి మొండి మొండి చేయి చూపించడానికి పేర్కొన్నారు. బడ్జెట్ లో రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రస్తావనే లేదన్నారు, ఎరువులపై సబ్సిడీని ఎత్తివేసింది అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి అన్ని విధాలుగా అన్యాయం చేసిందని పేర్కొన్నారు. స్కీం వర్కర్ల వేతనాల పెంపుదలకు ఎలాంటి కేటాయింపులు లేవని పేర్కొన్నారు. అన్ని రంగాలకు అన్యాయం చేసిన బడ్జెట్ ను ప్రజా సంఘాలుగా తాము వ్యతిరేకిస్తున్నామని, ఈ బడ్జెట్ లో అన్ని రంగాలకు కేటాయింపులు పెంచాలని, సవరించాలని, సామాన్యులకు రైతులకు పేదలకు మేలు చేసే విధంగా బడ్జెట్ ఉండాలని, బడ్జెట్ బై జరిగే చర్చలో ఆ రకమైన కేటాయింపులు ఉండే విధంగా సవరించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ ఎస్.కె అబ్దుల్ హమీద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు జీవీబీ కుమార్, సాదు చెన్నకేశవులు, దార్ల మాధవరావు, పి నాగార్జున, వీరభద్రయ్య,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు వెంకట శ్రీనివాసులు కు

# శ్రీశైల దేవస్థానం ఆహ్వానం



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 20**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానం లో ఈనెల 26వ తేదీ జరిగే మహాశివరాత్రి వేడుకలకు తనకు వ్యాఖ్యాతగా అవకాశం లభించినట్లు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో స్వామి వారికి జరిగే పాగాలంకరణ మహోత్సవానికి తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా శివరాత్రి నాడు జరిగే పాగాలంకరణకు తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నానని అన్నారు. మూడవసారి కూడా తనకు వ్యాఖ్యాతగా అవకాశం కల్పించిన శ్రీశైల దేవస్థానం వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. శైవ క్షేత్రాలలో ఎక్కడా లేని పాగాలంకరణ మహోత్సవం శ్రీశైల దేవస్థానంలో ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. జన్మలో ఒక్కసారైనా శ్రీశైల దేవస్థానంలో జరిగే పాగాలంకరణ మహోత్సవాన్ని ప్రతి ఒక్క భక్తుడు వీక్షించి తరించాలని కోరారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడిగా అటు సాహిత్య రంగంలో విశేషమైన కృషి చేస్తూ ఆధ్యాత్మిక రంగంలో ప్రకాశం జిల్లాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చి ఈ మధ్యకాలంలోనే తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో జరిగిన రథసప్తమి వేడుకలలో తిరుపతిలోని గోవిందరాజస్వామి దేవస్థానం ఐదు వాహన సేవలకు వ్యాఖ్యాతగా వ్యవహరించి, ప్రస్తుతం శ్రీశైల దేవస్థానం లో జరిగే శివరాత్రి వేడుకలలో మూడవసారి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులును ప్రకాశం జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, ప్రముఖ కవులు పాలూరి శివప్రసాద్, కె.ఎస్.వి. ప్రసాద్, షేక్ మహబూబ్ జాన్, గాయకులు ఐ.మురళీకృష్ణ, కల్లగుంట కృష్ణయ్య, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు నెమ్మాని సీతారామమూర్తి, చిలకపాటి రంగారావు, తదితరులు అభినందనలు తెలిపారు.

# ప్రజల వద్దకు పాలన అంటే ఇదే!!

## నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు -ప్రజాసంక్షేమంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల







**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20**

తెలుగుదేశం పార్టీ పేద బడుగు వర్గాల చమట నుంచి ఆవిర్భవించింది అని నాడు ఎన్టీఆర్ అధికారంలోకి రాగానే ప్రజల వద్దకు పాలన అంటూ మాండలిక వ్యవస్థను తీసుకువచ్చి పాలనను ప్రజలముంగిటికే తెచ్చారని , తరువాత చంద్రబాబు నాయుడు సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లి దాన్ని మరింత ప్రజలకు చేరువ చేశారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే ప్రజా సంక్షేమం, ప్రజాసమస్యల పరిష్కారం అయ్యాయి కానీ మరే ఏ ప్రభుత్వ హయాంలో జరగలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారూ రాచర్ల మండల కేంద్రంలోని బీసీ భవన్ లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో గురువారం పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మండలంలో పలు సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎన్నో సమస్యలు తలెత్తుతాయని,ప్రజాపాలన సాగలేదని, అరాచక పాలన సాగించటంవలన రాష్ట్రం సమస్యల వలయంగా మారిందని, ప్రధానంగా భూ కబ్జాలు, రికార్డులు తారుమారు కావటం , జరిగాయని , అశోక్ రెడ్డి పేర్కొన్నారు. కాకుండా గత ఐదేండ్లలో ఒకరోడ్డుపైన తట్టెడు మట్టిపోసి గోతులు పూర్చిన పాపానపోలేదని, కాకుండా గ్రామాల్లో నీటిసమస్యలు, ఎదురయ్యా యని , ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలున్నాయని , వాటన్నిటినీ ఎన్డీఏ ప్రభుత్వం తన భుజానికెత్తుకొని ప్రజాదర్బార్లు నిర్వహించి సమస్యలు తెలుసుకొని ప్రాధాన్యక్రమంలో పరిష్కారం చేస్తున్నామన్నారు నియోజకవర్గంలో ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా, సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిశీలించి వాటిని పరిష్కారం చేసి అర్జీదారులకు తెలపాలని అధికారులను అశోక్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, జనసేన అధ్యక్షులు పుట్టా బాలకృష్ణ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విప్రోకు 24 మంది ఎంపిక

ప్రకాశం కరెస్పాండెంట్ రామయ్య



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20:**

గత రెండు రోజుల్లో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో విప్రో కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఫైనలియర్ విద్యార్థులు 24 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వెల్లడించారు. కార్పొరేట్ కంపెనీలలో నియామకాలు సంక్షోభం నెలకొన్న తరుణంలో విప్రో లాంటి మల్టీ నేషనల్ కంపెనీ తమ కాలేజీలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం కాలేజీ సమర్థతకు తార్కాణమని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. హాజరైన వారిలో మూడో వంతు ఉద్యోగాలకు ఎంపిక కావడం తమ విద్యార్థుల నైపుణ్యానికి నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం ఫైనలిఇయర్ విద్యార్థులకు 3 పర్యాయాలు విప్రో ప్రాంగణ ఎంపికలకు రావడం తమ కాలేజీ పట్ల వారికున్న విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్లేస్మెంట్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు సాహిత్య, సాయి భరద్వాజ్, సహాయకులు సుమలత, స్పందనలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలేజీ అకడమీక్ ఇన్చార్జి ఎస్.ఎన్.మీరావలి జి.ప్రసాద్ లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# ఘనంగా గునుపూడి వివాహ వార్షిక వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 20**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, ఆర్యవైశ్య సంఘ నాయకులు గునుపూడి భాస్కర్ వివాహ వార్షిక వేడుకలు గురువారం సాయంత్రం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను భాస్కర్ కట్ చేసి తన సతీమణి మాధవికి తినిపించారు ఈ సందర్భంగా పలువురు పాల్గొని గునుపూడి భాస్కర్, మాధవిలను వివాహ వార్షిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# గీత దాటితే వేటు తప్పదు

## - జిల్లా ఎస్పీ దామోదర్

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 20**

వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) మరియు ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అసభ్యకరమైన, అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని హేయమైన, జుగుప్సాకరమైన పదజాలంతో ఫొటోలు,వీడియోలు మార్ఫింగ్, ట్రోలింగ్ చేసినా, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, ఇతరులను శరీర భాగాల గురించి అసభ్య పదజాలంతో సంబోధించి కించపరచటం(బాడీ షేమింగ్), కించపరిచే వ్యాఖ్యలు చేస్తే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానులు దెబ్బతినేలాగానీ, కుల,మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత, అంశాల్లో వదంతులు, అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన, హేయమైన, విద్వేషకర పోస్టులు చేసే వారిపై, నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా షేర్ చేసే వారిపై, అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరించటం వంటివి కూడా చట్టరీత్య నేరమని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు సైబర్ సెల్ లోని సోషల్ మీడియా టిమ్ ద్వారా నిరంతరం గమనిస్తూ ఉంటారని, కావున సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని జిల్లా ఎస్పీ సూచించారు.




# ఘనంగా ఇంటూరి సౌజన్య పుట్టినరోజు వేడుకలు

## మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20:**



కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య జన్మదిన సందర్భంగా మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి సౌజన్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటూరి సౌజన్యజ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాల నందు నెల్లూరు జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గుర్రం మాల్యాద్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ముందుగా విద్యార్థుల సమక్షంలో సౌజన్య పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, నాయకులు ముచ్చు శీను, భవనాసి వెంకటేశ్వర్లు, మహిళా నాయకులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, ద్రాక్షాయని, అశ్విని, ఏస్తేరమ్మ, మయూరి, రత్తమ్మ, శిరీష, శ్రీలత, పార్వతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్**

**డి ఈ ఈ శేషగిరి రావు**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20**

శుక్రవారం ఉదయం గం. 7:00 ల నుండి ఉదయ. గం. 11:00 ల వరకు గిద్దలూరు లోని 132/33 కేవీ సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి సబ్ స్టేషన్ మినహా గిద్దలూరు మండలంలోని అన్ని గ్రామాలు, కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలు, రాచర్ల మండలంలోని యడవల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము. ఆ ఆయా గ్రామాల ప్రజలు గమనించి సహకరించగలరని కోరుచున్నాము.

# పరీక్షల నిర్వహణకు కట్టుది ట్టమైన చర్యలు - జిల్లా కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 20**





జిల్లాలో రూప్-2, ఇంటర్మీడియట్ విదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చపట్టినట్లు కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. గ్రూప్, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రకాశంజిల్లా నుంచి కలెక్టర్ తో పాటు జుయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, భద్రత, తనిఖీల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఆయన స్పష్టం చేశారు.

**గ్రూప్ -2 మెయిన్స్ ఇలా..**

ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు జిల్లాలోని 7 సెంటర్లలో ఈ నెల 23వ తేదీన జరుగనున్నాయి. ఉదయం, మధ్యాహ్నం సమయాలలో జరిగే ఈ పరీక్షలలో 4,584 మంది అభ్యర్థులు హాజరు కాబోతున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికీ పూర్తి చేశారు. సిఎస్ నిర్వహించిన వివీ కాన్సిరస్సు లో ఏపీపీఎస్సీ

అధికారులు కూడా పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు వుంటి నివృద్ధి చేయడం కోసల కలెక్టరట్ లో 8801188046 నెంబరుతో కంట్రోల్ రూము ఏర్పాటు చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్సుకు ముందుగా ఏపీపీఎస్సీ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్ల తో జాయింట్ కలెక్టరు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

**ఇంటర్మీడియట్ పరీక్షలు ఇలా.**

మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 7 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి 42,439 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు 3 సిట్టింగ్ స్కాడ్స్, మరో 3 ఫ్లయింగ్ స్కాడ్స్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర కార్యాలయం నుంచి ఇద్దరు పరిశీలకులు వస్తున్నారు. పరీక్షల నిర్వహణ కోసం 24 గంటలు పనిచేసేలా జిల్లా స్థాయిలో 08592-281275 నెంబరుతో కంట్రోల్ రూము ఏర్పాటు చేశారు.

**టెన్త్ పరీక్షలు ఇలా**

మార్చి 17 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సంబందిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిఆర్ఓ వి.చిన ఓబులేసు చెప్పారు. గురువారం ఆయన అధ్యక్షతన సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ప్రకాశభవనంలో ప్రత్యేక సమావేశం జరిగింది. జిల్లాలో మొత్తం 29,602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నట్లు డిఈఓ కిరణ్ కుమార్ చెప్పారు. వీరి కోసం 183 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గం. నుంచి మధ్యాహ్నం 12.45గం. వరకు జరుగుతాయని అన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు 9 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధం గా ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుండి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు 1,564 మంది, మార్చి 3 నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు 4,175 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. దీనిపై డిఆర్ఓ స్పందిస్తూ పరీక్షల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ అవసరమైన పోలీసు బందోబస్తు కల్పించాలనీ పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం ఆయా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రశ్నాపత్రాల తరలింపు, విద్యార్థులు ప్రయాణించేందుకు అవసరమైన స్థాయిలో కంటైనర్లు, బస్సులు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలలో తాగు నీరు, పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలని, పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో ఆటకం లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేసంలో ఏ.ఎస్పీ అశోక్ బాబు, ఉపరవాణా కమిషనర్ ఆర్.సుశీల, డి.పి.ఓ వెంకట నాయుడు. ఎస్టీఓ అక్కేశ్వరరావు, వైద్య, ఆర్టీసి, మునిసిపల్, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించిన.... ఎంపీడీవో




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 20:**

మండలంలో సత్యవతిపేటలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు . సమ్మెటివారి పాలెంలోని ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని, గురువారం ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనంను, రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు, అంగన్వాడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య అందించాలని ఆయన సూచించారు.

# లక్షలాది ఉద్యోగాల సృష్టికర్త నారా లోకేష్

### ముప్పలనేని శ్రీనివాసరావు, శేషు సుమంత్ మర్యాద పూర్వక భేటీ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 20**

బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు యువ పారిశ్రామికవేత్త ముప్పలనేని శేషు సుమంత్ గురువారం నాడు రాజధాని అమరావతి లో ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా వ్యక్తిగతంగా కలిసి ఆంధ్రప్రదేశ్ లో లక్షలాది ఉద్యోగాల కల్పన మరియు విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలె ధ్యేయంగా వారు చేస్తున్న కృషిని అభినందించినట్లు ముప్పలనేని ఒక పత్రికా ప్రకటనలొ తెలియజేశారు నారా లోకేష్ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ పెద్దలు కీర్తిశేషులు ముప్పలనేని శేషగిరిరావు గారు ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బాపట్ల ఒకటిగా చేసిన కృషిని గుర్తు చేస్తూ ఇంజనీరింగ్ కాలేజీ విద్యకు ఆధునికతను జోడిస్తూ కాలేజీ ని అభివృద్ధి చేయవలసిందిగా దానికి ప్రభుత్వపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

# ఉద్యోగాలు పర్మినెంట్, సమ్మెకాలపు వప్పందాలు అమలు కోసం దశల వారి పోరాటం

### ఏపి మున్సిపల్ వర్కర్స్ - ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు








**చీరాల, పెను పవర్, ఫిబ్రవరి 20**

పొరుగు సేవలు కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం కాలంలో ఏర్పాటు చేసిన ఆప్కాస్ ను రద్దు చేయాలని గురువారం జరిగిన మంత్రివర్గం తీర్మానించినట్లు పత్రికల్లో వచ్చింది. ఈ ప్రకటనతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నది. ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుంది ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడిరది. పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం చీరాలలో జరిగిన మునిసిపల్ కార్మికుల గేట్ మీటింగ్ లలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్ కి దళారీ వ్యవస్థ కొనసాగేదిఅని, జీతభత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేది అని, వారు ప్రతి నెల జీతాలు చెల్లించకుండా ఐదు నుండి ఆరు నెలలు జీతాలు బకాయిలు పెట్టేవారు అని, అంతేకాకుండా జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారు అని అన్నారు. కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా వారి దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధింపులకు గురి చేసిన పరిస్తితి ఉంది అంబరు. ఆప్కాసు వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగి దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చిపెట్టింది అని అన్నారు. అయితే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. కానీ గురువారం జరిగిన మంత్రివర్గం సమావేశం అందుకు భిన్నంగా ఆప్కాస ను రద్దుచేసి తిరిగి దళారీ వ్యవస్థను తెచ్చిపెడుతున్నట్లు ప్రభుత్వ ప్రకటన విడుదల కావడం తీవ్ర విచారకరం అని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు, శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉద్యోగాలు పర్మినెంట్ తో పాటు, గత సమ్మె కాలపు వప్పందాలు అమలు కోసం దశల వారి పోరాటం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా 20,21 తేదీలలో స్థానిక మంత్రులు, ఎమ్మెల్యే లకు వినతిపత్రాలు ఇవ్వడం, 24 న ముఖ్యమంత్రి గారికి ఉత్తరాలు పంపడం, 25,26 తేదీలు మునిసిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు కు వినతిపత్రం, అంతిమంగా మార్చి 5న చలో విజయవాడ నిర్వహించనున్నట్లు తెలియజేసారు. కార్యక్రమంలో సీఐటీయూ చీరాల కమిటీ అధ్యక్షుడు ఎన్. బాబురావు, మునిసిపల్ యూనియన్ జిల్లా నాయకులు సి.హెచ్. వీరాస్వామి, స్థానిక కమిటీ నాయకులు జి.ఇమ్మానియెల్, క్రాంతి సాగర్, బి.రాంబాబు, సి.హెచ్. నాగేశ్వరరావు, చాంద్ భాషా, పి.సురేష్, వేపురి రంజిత్, పి.వెంకటేశ్వర్లు, జి.కొటేశ్వరమ్మ, బి.కుమారి, ఓ.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలని పారదర్శకంగా నిబద్ధతతో నిర్వహించాలి

*ప్రాంతీయ విద్యాసంచాలకులు రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఎడ్యుకేషన్ ) బి.లింగేశ్వర రెడ్డి*
*మార్చి 17 నుండి 31 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలు*
*జిల్లాలో 103 కేంద్రాల్లో హాజరు కానున్న 16361మంది రెగ్యులర్ మరియు 438 మంది ప్రవేటు విద్యార్థులు..*
*ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలి -పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు*








**చీరాల, పెన్ పవర్ , ఫిబ్రవరి 20**

జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని, ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల ని ఆర్. జె. డి బి లింగేశ్వర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై స్థానిక విఆర్ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాలలోని సమావేశ మందిరం లో పరీక్ష కేంద్రాల చీఫ్ లు డిపార్ట్మెంటల్ అధికారులు రూట్ ఆఫీసర్లు, కస్టోడియన్లకు ఒకరోజు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ.. జిల్లాలో మార్చి 17 నుండి 31 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా పత్రాలు భధ్రపర్చే కేంద్రంలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ , 17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 103 కేంద్రాల్లో 16361మంది మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించామని , అలాగే ఫ్లయింగ్ స్క్వా డ్ లను ఏర్పాటు చేశామని అన్నారు . అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. 10 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని,విద్యుత్ అధికారులకు, తాగు నీరు, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత సిబ్బంది వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు పరీక్షా కేంద్రాల వద్ద, స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధం చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలన్నీ “సెల్ ఫోన్ రహిత ప్రాంతాలు” గా ప్రకటించామని చీఫ్ తో సహా ఎవరి వద్ద సెల్ ఫోన్ ఉండడానికి వీలు లేదని అన్నారు. తగిన గుర్తింపు కార్డు లేకుండా ఎవ్వరు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబోరని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం ఉప విద్యాశాఖ అధికారులు గంగాధరరావు, సురేష్, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ ఎగ్జామ్స్ డి ప్రసాదరావు, శ్రీనివాస్ చీరాల మండల విద్యాశాఖ అధికారి పి సుబ్రహ్మన్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం కర్లపాలెం కూటమి నాయకులు

### కర్లపాలెం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు భూపతి రావు పిలుపునిచ్చారు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 20:**

గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గార్ల ఆదేశానుసారం మరియు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనలతో కర్లపాలెం లోని దాసునగర్128బూత్ కృష్ణా, గుంటూరు ఎమ్మెల్సీ కూటమి గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలని కోరుతున్న కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ,కర్లపాలెం ఉపసర్పంచ్ పఠాన్,మాజీ సర్పంచ్ బొద్దుకురి విజయ,మాజీ ఎంపిటీసీ కట్టా సుజాత,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరికుంట దాసు,మండల బీసీ సెల్ అధ్యక్షులు ప్రకాశరావు,31వ యూనిట్ ఇంచార్జ్ బుల్లియ్య,బాపట్ల నియోజకవర్గం ఐటీడీపీ ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి, మండల ఐటీడీపీ నెంబర్ మేకల యిర్మీయా కర్లపాలెం మండల జనసేన ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర బాబు, బాలరామరాజు,ముదునూరి రాము,మంతెన సత్యంరాజు, వెంకటేశ్వర్లరాజు,బుర్ల శ్రీనివాసరావు,బుర్ల మణికంఠ మరియు తదితరులు పాల్గొన్నారు.